జనవరి, 2013

వెల: రు. 10/-

# కథాకేళి

తెలుగు కథానికల సమాహారం



## తెలుగులో
# కంప్యూటర్ జాతకం

| | |
|---|---|
| 55 పేజీల హెూరోస్కోప్ ఎక్స్‌ప్లోరర్ | ₹ 50 |
| 12 పేజీల మ్యారేజ్ మ్యాచింగ్ | ₹ 100 |
| 40 పేజీల లాల్‌కితాబ్ (రెమిడీస్-పరిహార) | ₹ 100 |
| 29 పేజీల న్యూమరాలజి | ₹ 100 |
| 75 పేజీల లైఫ్ సైన్ (కేరళ) | ₹ 200 |
| 200 పేజీల పరాశర | ₹ 300 |

**పేరు, పుట్టిన తేది, సమయం, పుట్టిన ఊరు వివరాలు వ్రాసి, పోస్టేజి ఛార్జీల నిమిత్తం ₹ 30 కలిపి ఎం.ఒ. చేయండి**

## తెలుగులో
# వాస్తు సాఫ్ట్‌వేర్ Ver 2.0

ప్లాట్ కొలతలు ఇస్తే వాస్తుపరంగా ప్లాన్ ఇవ్వడమే కాక ప్రతి గదిలోనూ ఏ వస్తువు ఎక్కడ పెట్టుకుంటే మంచిదో, సౌకర్యంగా ఉంటుందో సూచిస్తుంది. సాఫ్ట్‌వేర్ ధర ₹ 5,000/-, 12,000/-, 20,000/-.

## తెలుగులో
# కంప్యూటర్ జాతకం సాఫ్ట్‌వేర్స్

| | |
|---|---|
| యాస్ట్రో లైట్ | ₹ 3,640 |
| మ్యారేజ్ మ్యాచింగ్ | ₹ 7,000 |
| న్యూమరాలజి | ₹ 7,000 |
| యాస్ట్రో సూట్ | ₹ 25,000 |
| పరాశర | ₹ 3,500<br>₹ 12,000, ₹ 20,000 |
| హెూరోస్కోప్ ఎక్స్‌ప్లోరర్ | ₹ 1,250 |
| వాక్యం | ₹ 1,950 |
| లాల్‌కితాబ్ | ₹ 1,750 |
| ఇ-కుండలి | ₹ 1,250, ₹ 5,000 |
| ప్రశ్నాకుండలి | ₹ 1,350 |
| ముహూర్తా ఎక్స్‌ప్లోరర్ | ₹ 950 |
| డైలీ యాస్ట్రాలజీ | ₹ 650 |
| టారెట్ | ₹ 999 |
| జైమిని | ₹ 1,999 |
| రెడ్ ఏస్ట్రో | ₹ 2,500 |
| లియోగోల్డ్ | ₹ 5,500 |
| అంకగణితము (న్యూమరాలజి) | ₹ 7,000 |

VISWA INFOTECH

8, Surya Satya Apartments, Hotel Fortune
Murali Road, Beside HP Gas, Revenue Colony,
Mogalrajapuram, Vijayawada - 520 010
Phone: 0866-6666677
E-Mail: viswa.vja@gmail.com

# 4వ ప్రపంచ తెలుగు మహాసభలు

## 27-29 డిసెంబర్, 2012 - తిరుపతి

ప్రపంచ తెలుగు మహాసభల చిహ్నం తెలుగుజాతి చరిత్రను, సంస్కృతిని, వైభవాన్ని వివిధ కోణాలలో ప్రతిబింబిస్తున్నది. ముద్రికలోని రెండు సర్పాలు తెలుగుజాతికి, వారి విజ్ఞానానికీ సంకేతాలు. క్రీస్తు శకానికి కొన్ని శతాబ్దాల పూర్వం శాతవాహనుల కాలంలోనే తెలుగువారు నౌకానిర్మాణంలోను, నౌకాయానంలోనూ ప్రపంచ ప్రసిద్ధి పొందారు. ముద్రికలోని నౌక నైపుణ్యానికి చిహ్నం. 'అమరావతి పూర్ణకుంభం' బౌద్ధ యుగంలో తెలుగువారి ప్రాభవాన్ని, వరంగల్లు ద్వారం కాకతీయ యుగంలో తెలుగువారి వైభవాన్నీ తెలియజేస్తున్నాయి. దీనిలోని హంస క్షీరనీర న్యాయానికి, భారతీయ తాత్త్విక చింతనలోని ఆత్మతత్త్వానికీ ప్రతీక. ఆంధ్రప్రదేశ్ భౌగోళిక స్వరూపం, రాజధాని హైదరాబాదు నగరం భారతదేశపు రేఖా చిత్రంలో నిక్షిప్తమై తెలుగుజాతి మనుగడను, ఔన్నత్యాన్నీ ప్రస్ఫుటం చేస్తున్నాయి. భారతదేశంలోను, ప్రపంచ నలుమూలలా తెలుగు జాతి విస్తరించి ఉన్నదనే భావాన్ని భూగోళరేఖా రూపం విశదీకరిస్తున్నది. అన్నింటినీ మించి భారత ప్రభుత్వపు త్రిభాషా సూత్రం తెలుగు, హిందీ, ఇంగ్లీషు లిపులలో అక్షర రూపం దాల్చింది. ఈ అధికార ముద్రిక ప్రపంచ తెలుగు మహాసభల ఆశయాలకు, విశిష్టతకూ సంకేతం.

---

- మొదటి ప్రపంచ తెలుగు మహాసభలు 1975 ఏప్రిల్ 12 నుంచి 18 వరకు హైదరాబాదు లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగాయి.
- రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు 1981 ఏప్రిల్ 14 నుంచి 18 వరకు మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగాయి.
- మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు 1990 డిశంబర్ 10 నుంచి 13 వరకు మారిషస్‌లో జరిగాయి.

# రచనలకు రచయితలకు స్వాగతం



**'కథాకేళి'లో ప్రచురణకు రచనలు పంపేవారు క్రింది విషయాలు గమనించవలసిందిగా మనవి.**

★ సరదాగా చదువుకోవడానికి ఉపయోగపడుతూనే ఎంతో కొంత సమాజహితం కోరే కథలకు, హాస్యకథలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

★ అనువాద / అనుసరణ కథలు అనుమతించబడవు

★ కథ సైజుపై ఎలాంటి నియమాలూ లేనప్పటికీ చిన్న కథలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

★ రచనల ఒరిజినల్ వ్రాత ప్రతులు మాత్రమే పంపించాలి. జెరాక్స్ కాపీలు అనుమతించబడవు.

★ రచనలు అరఠావు లేదా ఎ4 సైజు పేపరుపై ఒక్కవైపునే వ్రాసి, వీలైనంత వరకూ కొట్టివేతలు, దిద్దివేతలూ లేకుండా ఉండాలి.

★ నచ్చిన కథకు అవసరమైన మార్పులు చేసుకునే హక్కు మాకు ఉంటుంది

★ ప్రచురించిన ప్రతి కథకూ పారితోషికం ఇవ్వడమే గాక ఆ నెల నుంచి సంవత్సరం పాటు పత్రికను ఉచితంగా పంపిస్తాం.

**కార్టూన్లు, జోక్స్:**

★ కార్టూన్లు, జోక్స్ నిరభ్యంతరంగా పంపవచ్చు (కార్టూన్స్ 11x7 సైజుకి వచ్చేలా బ్లాక్ & వైట్‌లో ఉండాలి.)

**పుస్తక సమీక్షలు:**

★ పుస్తక సమీక్షల నిమిత్తం కొత్తగా విడుదలైన పుస్తకాలు మాత్రమే (రెండు కాపీలు) పంపాలి.

★ విడుదలైన నెలరోజులలోపుగా పంపించాలి.

**సభలు / సమావేశాలు:**

★ సాహిత్య కార్యక్రమాల వార్తలు, ఫోటోలు కూడా పంపవచ్చు.

★ కార్యక్రమం జరిగిన తేదీ, స్థలం మొదలైన వివరాలతో కార్యక్రమం జరిగిన 15 రోజులలోపుగా పంపించాలి.

★ ఫోటో వెనుక సందర్భం, ఫోటోలోని వ్యక్తులపేర్లు వివరంగా వ్రాయాలి.

సంపుటి : 7
సంచిక : 4
**జనవరి, 2013**
ఎడిటర్: **యం. నాగకుమారి**

కథాకేళి
**మాసపత్రిక**

# ఆశయం సిద్ధించేనా?

*ముంగిలిలో రంగవల్లి వెలుగే – తెలుగు*
*ముద్దబంతి పువ్వులో జిలుగే – తెలుగు*
*తేనెకంటె తియ్యనిది – మా తెలుగు భాష*
*దేవతలకు సుధ కంటె తెలుగుమీద ఆశ*

మూడున్నర దశాబ్దాల తరువాత మళ్లీ తెలుగుగడ్డపై 'ప్రపంచ తెలుగు మహాసభలు' జరుగనున్నాయి. తిరుపతిలో జరుగనున్న 4వ మహాసభలను మన రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించడానికి సకల సన్నాహాలూ పూర్తిచేసింది.

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను, భాషనూ భావితరాలకు అందించడానికి కీలక నిర్ణయాలు తీసుకోవలసిన ఈ మహాసభలలో నిర్వహణాలోపాలు, రాజకీయాలూ షరా మామూలే. మహాసభలకు అతిథులను ఆహ్వానించడం దగ్గర్నుంచి అన్నీ విమర్శలే. 'తెలంగాణ' అంశం సైతం దీనికి అతీతం కాలేదు.

కోట్లు ఖర్చుపెట్టి, వేలాదిమందిని ఒక చోట పోగేస్తే సభలు జయప్రదం అవుతాయనుకొంటే పొరబాటు. ఇటువంటి కార్యక్రమాలలో విమర్శలకు అవకాశం లేని రీతిలో అందరినీ కలుపుకుపోగలిగితేనే ఆ కార్యక్రమం నిర్వహణ వలన ఆశించిన రీతిలో ప్రయోజనం సిద్ధిస్తుంది.

'కలిసొచ్చే వారిని ఆహ్వానిస్తాం – రానివారిని గురించి ఆలోచించం' అనే ప్రకటనలోనే మన రాష్ట్రప్రభుత్వం ఆలోచనా తీరు అర్థమవుతోంది. రానివారు ఎందుకు రానంటున్నారో ఆలోచించే తీరిక మన పాలకులకు ఉంటేగా? అన్నిటిలోనూ రాజకీయ ప్రయోజనాలు వెదుక్కునే అవసరం ఉన్నంతకాలం ఈ పరిస్థితిలో మార్పు రాదు.

**ముఖచిత్రం: మా తెలుగు తల్లికి మల్లెపూదండ. చిత్రకారుడు: డా॥ ఉదయ్**
**కథలకు చిత్రాలు: పాణి, శివాజీ. పేజి లే-అవుట్: గిరిధర్**

Printed, Published and Owned by M. Rama Rao at 29-25-43A, Vemuri Vari Street, Suryarao Pet, Vijayawada - 520 002 and Printed at Ratna Printing Works, 28-19-29, Janda Street, Arundel Pet, Vijayawada - 2. A.P. Editor: M. NAGAKUMARI




వేదగిరి రాంబాబుగారి కథానిక 'పట్టుపరికిణి' చాలా బావుంది. ఇద్దరు స్నేహితుల ప్రేమాభిమానాలు, వారి అభిమానాలు, అనుమానాల మధ్య నలిగిపోయిన సుమిత్ర, చివరికి తాను స్నేహితుడి దృష్టిలో దుర్మార్గుడిగా నిలిచిపోతానని తెలిసీ వారి సంసారాన్ని చక్కదిద్దడానికి పూనుకున్న రమణ – ఆద్యంతం అంత పెద్ద కథా ఏకబిగిన చదివించింది. చక్కని కథానికను అందించిన రాంబాబు గారికి, ప్రచురించిన మీకు హృదయపూర్వక అభినందనలు.

– వడలి ఆనందమూర్తి, రాజమండ్రి

నవంబర్ సంచికలోని కథలన్నీ బావున్నాయి. ముఖ్యంగా మొవ్వ బాబూరావు గారి 'నాలాగ ఎందరో' కథ ఉలిక్కిపడేలా చేసింది. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో ఇటువంటి సన్నివేశాన్ని ఎదుర్కొనే వుంటారు. అయితే వెంటనే స్పందించి, ఆదుకునేవారే కరువవుతున్నారు. చిన్న చిన్న విషయాలకు కూడా రానురానూ మనలో మరీ ముఖ్యంగా యువతలో ఇంకా చెప్పాలంటే చదువుకునే విద్యార్థులలో ఎటువంటి స్పందనా కనిపించడం లేదు. వారి హక్కుల గురించి, బాధ్యతల గురించీ ఈనాటి యువతకు ఎటువంటి అవగాహనా ఉండడంలేదు. వారికి ఆ విషయాలు నేర్పడానికి ఏ దశలోనూ ప్రయత్నం జరగడంలేదు. ఈ దిశగా ప్రయత్నం జరిగితే వారికి కనీసం ఎక్కడైనా అన్యాయం జరిగినట్లు తోస్తే ప్రశ్నించే అవకాశమైనా వుంటుంది. ఎవరికి వారు ప్రక్కవారి నుంచి స్పందన లేదని నిట్టూరుస్తున్నారే తప్ప తమలోకి తాము చూసుకోవడంలేదు. కథలో మాదిరి ఒక్కరైనా స్పందిస్తే రచయిత ప్రయత్నం నెరవేరినట్లే. మీ ప్రయత్నంగా కనీసం అటువంటి వారిని అభినందించండి.

– టి. కవిత, ఏలూరు


**కథాకేళి** సంవత్సర చందా రు. 120/- మాత్రమే

మీ చందాలను ఈ క్రింది చిరునామాకు M.O. చేయండి. (హైదరాబాద్/విజయవాడ/గుంటూరు/తెనాలి చెక్కులు కూడా అంగీకరించబడతాయి).

**CRESCENT PUBLICATIONS**
29-25-43A, Vemuri Vari Street
Suryarao Pet, VIJAYAWADA - 520 002
Phone: 0866 - 6662666, Fax: 6640666
E-Mail: compvig@gmail.com



**పాఠకులకు, ఏజంట్లకు**
**నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు**


బైగమీ కథ బావుంది. కాకపోతే దానిని కథ అని పూర్తిగా చెప్పలేం. కాబట్టి స్వయంగా లాయర్ అయిన శ్రీ కాటూరు రవీంద్రత్రివిక్రమ్ గారు విషయాల్ని మరింత లోతుగాను, విపులంగానూ చర్చించి, పాఠకులకు ఆ విషయాలపై సమగ్ర అవగాహన కల్పించే విధంగా కథని మలిస్తే పాఠకులకు మరింతగా ఉపయోగపడుతుంది. రాబోయే సంచికలలో మీ మరింత సమగ్ర సమాచారంతో కథలు వస్తాయని ఆశిస్తున్నాం. చక్కని కథలతో ప్రతినెలా మురిపిస్తున్న 'కథాకేళి'కి అభినందనలు.

– వి. రామకృష్ణ, సుజాత, హైదరాబాద్

ఈనాటి చదువుల ప్రవాహంలో కొట్టుకుపోతున్న బాల్యాన్ని వెనక్కి తెచ్చే ప్రయత్నం చేసిన వంశీ (ఎస్.వి. కృష్ణజయంతి) ప్రయత్నానికి అభినందన

లు. సరిగ్గా మాటలు పలకడం కూడా రాని స్కూళ్ల కు వెళుతున్న చిన్ని పాపాయిలను చూస్తే జాలేస్తుంది. వేలకు వేలు ఫీజులు చెల్లిస్తూ, స్కూల్ వారి అతిని భరిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న తల్లితండ్రులు ఈ విషయమై మరోసారి పునరాలోచించమని మనవి. ఏ దేశంలోనూ లేని విధంగా చిన్ని పాపాయిలకు పరీక్షలు నిర్వహించి, ర్యాంకుల పేరిట హింసిస్తున్న వారికి ప్రభుత్వ పరంగానూ అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత గురించీ మేధావులు ఆలోచించి, సత్వర చర్యలకు ఉపక్రమించాలి.

– ఎ. శ్రీలక్ష్మి, నీరజ, విజయవాడ

**'మ**పాశా' కడుపుబ్బ నవ్వించింది. సాయం చేస్తానంటూ వంటగదిని రణరంగంగా మార్చి, సాయాన్ని భారంగా మార్చే భర్తలతో జాగ్రత్తగా ఉండాలి సుమా! ప్రతి నెలా 'కథాకేళి' కోసం ఎదురుచూస్తున్నాం. ఎటువంటి అసభ్యతకూ తావీయకుండా కథల ఎంపిక చక్కగా ఉంటోంది. ఇంటిల్లపాదీ చదివే పత్రిక 'కథాకేళి' అనడంలో అతిశయోక్తి లేదు. అభినందనలు.

– ఎమ్. కృష్ణకుమారి, పాలకొల్లు

**న**వంబర్ సంచిక కథలన్నీ చాలా బావున్నాయి. ముఖ్యంగా నామని సుజనాదేవిగారి 'పరిష్కారం' నేతల కష్టాలను కంటికి కట్టింది. పరిష్కారమూ బావుంది. ప్రతివారూ సంవత్సరానికి ఒక్క జత బట్టలన్నా నేతవి కొనుక్కోవాలనే నియమం పెట్టుకుంటే అదీ నేతన్నలకు ఒక చేయూతే అవుతుంది.

– డా॥ జి. వేణుగోపాల్, హైదరాబాద్

**'క**థాకేళి' చక్కరకేళిని మరిపిస్తోంది. కథలన్నీ బావుంటున్నాయి. ప్రతి కథా చక్కని సందేశంతో అలరిస్తోంది. పాత కొత్త కథల కలయికతో, చక్కని హాస్యకథలతో, సమస్య–పరిష్కారం సూచిస్తూ పంచ భక్ష్యపరమాన్న భోజనం తిన్న అనుభూతినిస్తోంది. చక్కని సంపాదకీయంతో మొదలయ్యే పయనం, అనిర్వచనీయమైన ఆధ్యాత్మికతో అంతమయ్యేలా పుస్తకాన్ని మలుస్తున్న తీరు అద్భుతం.

– సిహెచ్. భారతి, రాజారావు, వరంగల్

## ఈ సంచికలో...


**ప్రత్యేక వ్యాసాలు...**

**కథానిక**
డా॥ వేదగిరి రాంబాబు 10

**గద్యకథానకములు**
డి.ఎ. నరసింహం 24

**కథానిక**
ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి 35

**గాంధీపుట్టినదేశం**
విశ్వమోహిని 38

**రాముడు అలియాస్ రామశర్మ**
యం.సి. శివశంకరశాస్త్రి 48

**బుల్లిసుబ్బలక్ష్మి**
ఎం. వెంకటేశ్వరరావు 52

**రాలినఅరుణం**
వరిగొండ సత్యసురేఖ 62

**చేతిసంచి**
ఎన్.కె. నాగేశ్వరరావు 66

**చెవిపోగుచిన్నోడు**
అలపర్తి రామకృష్ణ 70

**ముసలమ్మ మరణం**
ఇచ్ఛాపురపు రామచంద్రం 78

**తొణికిన స్వప్నం**
కాటూరు రవీంద్రత్రివిక్రమ్ 86

**నమ్మాల్సిందేనండోయ్...**
డా॥ సాయి అయితిక 92

**పుస్తక సమీక్షలు** 97

# ఈ అకృత్యాలకు అంతెక్కడ?

మన దేశ రాజధాని ఢిల్లీలో మరో ఘోరాతిఘోరం జరిగిపోయింది. 23 ఏళ్ల యువతిపై ఆమె బాయ్‌ఫ్రెండ్ ఎదుటనే కొందరు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అంతేనా...? పైశాచికంగా హింసించి, ఇనుపరాడ్‌తో చావబాది, దుస్తులూడదీసి, ఇద్దరినీ రోడ్డుపైకి నెట్టేసారు. జనసమ్మర్ధంగా ఉండే, విద్యావంతులు నివసించే ప్రాంతంలో రాత్రి 11 గంటల ప్రాంతంలో జరిగిన ఈ దుర్ఘటన దేశం మొత్తాన్ని నివ్వెరపోయేలా చేసింది.

ముఖంపైనా, కడుపులోనూ తీవ్ర గాయాలయిన బాధితురాలు చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఆమె పేగులు దెబ్బతినడంతో పరిస్థితి విషమంగా ఉంది. ఆమె చికిత్సకు స్పందించకపోవడంతో మెరుగైన చికిత్స కోసం ఆమెను సింగపూర్ తరలించారు.

## విద్యార్థుల నిరసన

రాజకీయ పార్టీల జెండాలు, రాజకీయ నేతల పిలుపులూ లేకుండానే విద్యార్థిలోకం ఈ సంఘటనపై నిరసనగళం విప్పింది. ఇక 'అత్యాచారం' అనే మాట వినబడకూడదనే పిలుపుతో యువతీయువకులు వేలాదిగా తరలివచ్చి రాష్ట్రపతి భవన్‌ను ముట్టడించారు. ఫేస్‌బుక్, ట్విటర్, ఎస్సెమ్మెస్‌ల ద్వారా సమాచారం అందుకున్న యువతీయువకులు గజగజలాడిస్తున్న చలిలోనే సమరశంఖం పూరించారు. వెల్లువలా వస్తున్నవారిని నిలువరించలేక పోలీసులు సతమతమయ్యారు. చివరికి జలఫిరంగులు, భాష్పవాయుగోళాల్ని ప్రయోగించారు.

## కొనసాగుతున్న అత్యాచారాలు

ఢిల్లీ సంఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు ఎగసిపడుతున్నప్పటికీ దేశంలో అనేక చోట్ల అత్యాచార ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.

ఉత్తరప్రదేశ్‌లో ఏడేళ్ల బాలికను ఇద్దరు యువకులు పొలంలోకి లాక్కెళ్లి అత్యాచారం చేసారు. మరొక సంఘటనలో బస్‌స్టాండ్‌లోనే ఒక యువతిపై ముగ్గురు దుండగులు అత్యాచారం చేసారు. ఒక బాలిక కన్న తండ్రే ఆమెపై గత కొన్ని నెలలుగా అత్యాచారం చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. గత నెలలో గ్యాంగ్‌రేప్‌కు గురైన ఒక మహిళ పోలీసులను ఆశ్రయించగా అక్కడి సీనియర్ సబ్ ఇన్‌స్పెక్టర్ బాధితురాలిని హోటల్‌కి తీసుకెళ్లి అత్యాచారం చేసాడు. ఆమెపై మరొక పోలీస్ అధికారి కూడా అత్యాచారం చేసాడట.

మణిపూర్‌లో ఒక వర్ధమాన నటి పట్ల ఒక నాగా తీవ్రవాది అసభ్యకరంగా ప్రవర్తించడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జార్ఖండ్ రాష్ట్రంలో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన అయిదుగురు యువకులను గ్రామవాసులు కొట్టి చంపారు. పశ్చిమబెంగాల్‌లో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, తర్వాత ఆ బాలికను చెట్లపొదల్లో పారేసారు. కర్నాటకలో 11 ఏళ్ల బాలికపై జరిగిన అత్యాచారం రెండురోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది.

## ప్రముఖుల స్పందన

దేశంలో మహిళల భద్రతకు అన్ని చర్యలూ తీసుకుంటామని ప్రధాని ప్రకటించారు. మరోసారి ఎవరికీ ఇలాంటి ఆలోచన రాకుండా ఉండేలా నేరస్తులకు కఠిన శిక్షలు ఉండాలని తాము పట్టుబడుతున్నట్లు కేంద్ర హోమ్‌మంత్రి సుశీల్‌కుమార్ షిండే అన్నారు.

అతి క్రూరమైన, రాక్షసమైన సంఘటనగా సోనియాగాంధీ ఈ సంఘటన పట్ల స్పందించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై శ్రద్ధ చూపేలా పోలీసులు, ఇతర భద్రతా సంస్థలను కదిలించడం చాలా అవసరమని, ఇలాంటి ఘోరాలు జరగకుండా అడ్డుకునేలా మన పోలీసు వ్యవస్థను సుశిక్షితం, సునిశితం చేయాలని కేంద్ర హోంమంత్రికి వ్రాసిన లేఖలో ఆమె కోరారు.

ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి తన చేతుల్లో లేదని ప్రకటించిన ఢిల్లీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ మహిళల పరిరక్షణ కోసం 24 గంటలూ పనిచేసే

కంట్రోల్‌రూమ్‌ని పది రోజుల్లోగా ప్రారంభిస్తామని ప్రకటించారు. బాధితురాలిని కలిసే ధైర్యంలేక ఆమె తల్లిదండ్రులను, వైద్యులను మాత్రమే కలిసానని, వారి ఎదుట ఏడ్వడం బావుండదని ఉగ్గబట్టుకున్నానని ఆమె అన్నారు.

అత్యాచారాలకు పాల్పడేవారు కాలనాగులు, క్రూరమృగాల కంటే ప్రమాదమని సుప్రీంకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ సుధామిశ్రా అన్నారు. ఇలాంటి నేరాలలో సత్వర విచారణ జరగాలని, సంస్కరణలు అవసరమని ఆమె అన్నారు. సాక్షుల వాంగ్మూలాలను పోలీసులు మేజిస్ట్రేట్ సమక్షంలో నమోదు చేయాలని, విచారణలో కోర్టులు ఆ వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకోవాలని, అందువల్ల సాక్షులను మళ్లీ మళ్లీ విచారణకు పిలిచే అవసరం లేకపోవడమే కాక, వారు మాట మార్చే అవకాశం ఉండదని ఆమె తెలిపారు.

ఈ సంఘటనపై పార్లమెంట్ ఉభయ సభల్లోనూ సభ్యులు స్పందించారు. ఇటువంటి ఘటనలు సమాజానికే అవమానకరమని లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ వ్యాఖ్యానించారు. రాజ్యసభ సభ్యురాలు, సినీనటి జయాబచ్చన్ రాజ్యసభలో ఈ అంశంపై మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారికి మరణశిక్షే సరైన శిక్ష అని బిజెపి నేత సుష్మాస్వరాజ్ అన్నారు. నేరాలను అదుపు చేయడంలో విఫలమైన ఢిల్లీ పోలీస్ ఛీఫ్‌ని వెంటనే తొలగించాలని రాంజెఠ్మలానీ డిమాండ్ చేసారు. ఇటువంటి సంఘటనలలో నేరస్తులను సామాజికంగా బహిష్కరించాలని, వారికి బ్యాంక్ అక్కౌంట్‌లు, ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలను నిలిపివేయాలని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు.

అత్యాచారాలకు పాల్పడిన దోషులను శిక్షించేందుకు కఠిన చట్టాలు చేయాలని జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ మమతాశర్మ అన్నారు. ఉరిశిక్ష కంటే జీవితంలో ప్రతిరోజూ గుర్తుకొచ్చేలా వారిని నపుంసకులను చేయడమే వారికి తగిన శిక్ష అని ఆమె అన్నారు. ఒక సదస్సులో మాట్లాడుతూ ఆమె ఢిల్లీ సంఘటనను ప్రస్తావిస్తూ వలవలా ఏడ్చేశారు.

రేపిస్టులకు కఠిన శిక్ష పడేలా పటిష్ట చట్టాలు లేకపోవడం వల్లనే ఇలాంటి నేరాలు తరచుగా జరుగుతున్నాయని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సామాజిక ఉద్యమ కార్యకర్త అన్నా హజారే అన్నారు.

## ఢిల్లీ హైకోర్ట్ సీరియస్

ఈ సంఘటనను ఢిల్లీ హైకోర్ట్ తీవ్రంగా పరిగణించి, సుమోటోగా ఈ కేసుని స్వీకరించింది. ఈ ఘోర దుర్ఘటనను మోస్తూ ఆ బస్ దాదాపు 40 నిమిషాలపాటు రోడ్లపై తిరుగుతూంటే ఎందుకు గుర్తించలేకపోయారని, ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారని పోలీసులను ప్రశ్నించింది. ఈ కేసు దర్యాప్తును తాము స్వయంగా పర్యవేక్షిస్తామని, అత్యున్నత ప్రమాణాలతో విచారణ జరపాలని ఢిల్లీ పోలీసులను అదేశించింది. అత్యాచార కేసులపై విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్ట్‌ల ఏర్పాటుకు ఢిల్లీ ప్రభుత్వానికి ఆమోదం తెలిపింది.

## విచారణకు కమిషన్

ఈ ఘటనపై విచారణకు కేంద్రప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఢిల్లీ హైకోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఉషామెహ్రా నేతృత్వంలోని ఈ ఏకసభ్య కమిషన్ ఘటనపై విచారణ జరిపి మూడు నెలల్లో పార్లమెంట్‌కు నివేదిక సమర్పిస్తుంది.

అత్యాచారం అనేది కేవలం మహిళలకు సంబంధించిన వ్యవహారం మాత్రమే కాదు. సమాజంలోని మానసిక రుగ్మతకు ఒక చిహ్నం. దీనిని శాంతిభద్రతల సమస్యగా మాత్రమే పరిగణిస్తే ఫలితం ఉండదు. ఈ ఘోర దుర్ఘటన అనంతరం బాధితురాలినీ, ఆమె స్నేహితుడినీ బస్సులోనుంచి తోసివేసిన తర్వాత అనేకమంది చూస్తూ వెళ్లిపోయారే తప్ప స్పందించిన వారెవరూ లేరు. దెబ్బలు తిన్న ఆమె స్నేహితుడే ఒక ప్లాస్టిక్ షీట్ తెచ్చి బాధితురాలిపై కప్పాడు. పోలీసులు వచ్చేవరకూ బాధితురాలు రోడ్‌పైనే పడిఉంది. కఠిన చట్టాలు ఒక్కటే ఈ సమస్యను పరిష్కరించలేవు. సామాజిక మార్పు ఒక్కటే దీనికి పూర్తి పరిష్కారం చూపించగలదు. ●

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1394](http://kinige.com/kbook.php?id=1394)**

* * *

**Read other issues of Katha Keli Magazine @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Katha+Keli+Magazine&id=467**